**పత్రికాప్రకటన** **కాకినాడ, జనవరి 10 , 2020.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ ని తప్పక నెరవేరుస్తుందని ప్రభుత్వ హామీల కమిటీ ఛైర్మన్ మరియు తాడేపల్లిగూడెం శాసన సభ్యులు కొట్టు సత్యన్నారాయణ అన్నారు. శాసన సభలో ముఖ్యమంత్రి , మంత్రులు, శాసన సభ్యులు ఇచ్చిన హామీలపై వివిధ శాఖలు తీసుకున్న చర్యలను శుక్రవారం కాకినాడ కలక్టర్ కార్యాలయంలో హామీల కమిటీ ఛైర్మన్ మరియు కమిటీ సభ్యులు సమీక్షించారు. ముందుగా రెవెన్యూ శాఖకు సంబంధించిన రెండు అంశాలపై తీసుకున్న చర్యలను చర్చించారు. ఒకటి పరిష్కారం కాగా, మరో దాని పై కోర్టులో బెంచ్ ఏర్పాటు చేసి పరిష్కరించాలని ఛైర్మన్ సూచించారు. అలాగే పోలీసు శాఖకు సంబంధించి రౌతులపూడి మండల కేంద్రంలో పోలీసు స్టేషన్ ఏర్పాటు చేస్తామని గతంలో శాసన సభలో మంత్రి ఇచ్చిన హామీని సత్వరం నెరవేర్చాలని, ఏజెన్సీ ప్రాంతంలో శాంతి భద్రతలు పరిరక్షణపై దృష్టి, పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పెద్దాపురం డి.ఎస్.పి.ని కమిటీ ఛైర్మన్ ఆదేశించారు. అలాగే కాకినాడ ఏంకరేజీ పోర్టులోలోడింగ్ అన్ లోడింగ్ అంశం పై పెండింగ్ లో ఉన్న సమస్యలను అక్కడ ఉన్న మూడు యూనియన్లలోని వర్కర్లు ఆధారంగా 60 శాతం, 30 శాతం, 10 శాతం నిష్పత్తిని పరిష్కరించామని పోర్టు అధికారులు చెప్పడంతో ఏంకరేజి పోర్టును కమిటీ సభ్యులు స్వయంగా పరిశీలించేందుకు పోర్టు సందర్శనకు వెళ్ళడం జరిగింది. అలాగే గోదావరి డైరీ కి సంబంధించి ఉద్యోగుల పిఎఫ్ సమస్య పై తీసుకున్న చర్యలను ఆ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ కమిటీ కి వివరించారు. అలాగే వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖకు సంబంధించి12,486 మంది విద్యార్థులకు స్కాలర్ షిప్పులు అందచేయవలసిన సమస్య పెండింగ్ లో ఉన్న దృష్ట్యా దాని పై ఛైర్మన్ సమీక్షించారు. వీటికి సంబంధించిన వివరాలు ఇవ్వవలసిందిగా ఛైర్మన్ సూచించారు. మత్స్యశాఖకు సంబంధించి శాసన సభలో వచ్చిన అంశం అమలాపురం, రాజమహేంద్రవరం , జాంపేటలో చేపల మార్కెట్ లేకపోగా, ఈ రెండు చోట్ల చేపల మార్కెట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం అవి పని చేస్తున్నాయని, ఆ శాఖ ఇన్చార్చి జేడి కోటేశ్వరరావు ఛైర్మన్ కు తెలియజేశారు. అలాగే కొత్తపేట మండలం దేవరపల్లి లో పశువుల ఆసుపత్రి నిర్మించాలని శాసన సభలో వచ్చిన అంశం పై మంత్రి హామీ ఇవ్వడంతో అక్కడ ఎట్టి పరిస్థితుల్లో పశువుల ఆసుపత్రి నిర్మించాలని ఛైర్మన్ పశుసవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి పి.గన్నవరం మండలం నాగుల్లంక లో పి.హెచ్.సి. ఏర్పాటు చేయాలనే అంశం శాసన సభలో రావడంతో అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు

డియంహెచ్ఓ నాగుల్లంకలో సి.హెచ్.సి.ని అప్ గ్రేడ్ చేసి పి.హెచ్.సి.గా 34 మంది సిబ్బంది తో ఏర్పాటు చేయడం జరిగిందని డిఎంహెచ్ఓ ఛైర్మన్ కు తెలియజేశారు .

జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభ, శాసనమండలి లో ముఖ్యమంత్రి , మంత్రులు ఇచ్చిన హామీల మేరకు క్షేత్ర స్థాయిలో ఇంకనూ పెండింగ్ లో ఉన్న అంశాలను సత్వరం పూర్తి చేసి తీసుకున్న చర్యలపై నివేదిక కమిటికి  సమర్పిస్తామని కలక్టర్ అన్నారు.

సమీక్షా సమావేశం అనంతరం పాత్రికేయులతో ఛైర్మన్ మాట్లాడుతూ శాసనసభలో ఇచ్చిన హామీలు క్షేత్ర స్థాయిలో కొన్ని శాఖలు పూర్తిగా నెరవేర్చడంజరిగిందని, మరి కొన్ని పెండింగ్ లో పెట్టడం జరిగిందని చెప్పారు. రాజమహేంద్రవరంకి సంబంధించిన అంశాలను రేపు సమీక్షించి, పూర్తి స్థాయి నివేదికను ముఖ్యమంత్రికి సమర్పిస్తామని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలక్టర్ జి.లక్ష్మిశ, జేసి-2 జి.రాజకుమారి, కమిటీ సభ్యులు మరియు దెంతులూరు శాసనసభ్యులు కొటారి అబ్బయి చౌదరి, ప్రత్తిపాడు యంఎల్ఏ మరియి కమీటీ సభ్యులు పర్వతపూర్ణ చంద్ర ప్రసాద్, మార్కాపురం యంఎల్ఏ మరియు కమిటీ సభ్యులు కందూరు నాగార్జున రెడ్డి, డిఆర్ఓ ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )